

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక



మోటపలుకుల వెంకట్-తెలంగాణ జీవగడ్డ ఎడిటర్

ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , బుధవారం 21-01-2026 సంపుటి :02 సంచిక : 101 పేజీలు :02 వెల : 3.00


చలాన్లపై ట్రాఫిక్ పోలీసులకు

## తెలంగాణ హైకోర్టు ఆదేశాలు




గతేడాది సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్? పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి.

2

# మేడారంలో ఏఐ




మేడారం మహాజాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ భద్రత కల్పిస్తున్నారు. ఆర్టిఫిషియల్? ఇంటలిజెన్స్? (ఏఐ) ఆధారిత డ్రోన్? వ్యవస్థ, జియో ట్యాగింగ్? ట్రాకింగ్? సిస్టంతో పాటు 13వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు.ములుగు: మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. దీంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీతో శాంతి భద్రతలను పరిరక్షిం చేందుకు సన్నద్ధమయ్యారు. ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహాజాతరకు లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. ఇందు కోసం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ఆధారిత డ్రోన్‌వ్యవస్థ, జియో ట్యాగింగ్? ట్రాకింగ్? సిస్టంతో పాటు 13వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తు, 12క్రైం డిటెక్షన్? బృందాల సభ్యులు శాంతి భద్రతలను పర్యవేక్షించనున్నారు.


2



సాంకేతిక నిఘాలో 13 వేల మంది విధులు జియోట్యాగ్‌తో మిస్సింగ్ పర్సన్ ట్రాకింగ్ 12 క్రైం బృందాలతో శాంతి భద్రతల పరిరక్షణ

లద్దాఖ్ తిరిగి జమ్మూకశ్మీర్‌లో

## విలీనం కావొచ్చు



నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫారూక్ అబ్దుల్లా

లద్దాక్ ఏర్పాటుపై ప్రజలు ఇప్పుడు చాలా అసంతృప్తితో ఉన్నారని, జమ్మూకశ్మీర్?లో తిరిగి కలవాలని కోరుకుంటున్నవారు అంతకంతకూ పెరుగుతున్నారని ఫరూక్ అబ్దుల్లా చెప్పారు.శ్రీనగర్: భవిష్యత్తులో ఏదో ఒక రోజు లద్దాఖ్ తిరిగి జమ్మూకశ్మీర్‌లో కలుస్తుందని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫారూక్ అబ్దుల్లా చెప్పారు. 2019లో తీసుకున్న నిర్ణయానికి లద్దాఖ్ ప్రజలు ప్రస్తుతం పశ్చాత్తాప పడుతున్నారని తెలిపారు.



మేనకాగాంధీ వ్యాఖ్యలు

## కోర్టు ధిక్కారమే

సుప్రీం కోర్టు తీవ్ర అసహనం

వీధి శునకాల అంశానికి సంబంధించి తాము ఇచ్చిన తీర్పుపై కేంద్ర మాజీ మంత్రి మేనకాగాంధీ చేసిన విమర్శలను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఆమె కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారంటూ మండిపడింది.న్యూఢిల్లీ: వీధి శునకాల అంశానికి సంబంధించి తాము ఇచ్చిన తీర్పుపై కేంద్ర మాజీ మంత్రి మేనకాగాంధీ చేసిన విమర్శలను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఆమె కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారంటూ మండిపడింది. అయినప్పటికీ న్యాయస్థానం ఔన్నత్యం దృష్ట్యా ఆమెపై చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంది. వీధి శునకాల అంశంపై న్యాయమూర్తులు విక్రమ్?నాథ్, సందీప్ మెహతా, ఎన్?వీ అంజారియాలో కూడిన సుప్రీం ధర్మాసనం మరోసారి మంగళవారం విచారణ జరిపింది.'కోర్టు ఆచితూచీ వ్యవహరించాలని మీరు చెబుతారు. అయితే మీ క్లయింట్ ఎలాంటి వ్యాఖ్యలు చేశారో ఆమెను అడిగారా? ఆమె ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతి ఒక్కరిపై వ్యాఖ్యలు చేస్తున్నారు. ఆ సమయంలో ఆమె తీరు గమనించారా?' అని మేనకాగాంధీ తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్ రాజు రామచంద్రన్?ను సుప్రీం బెంచ్ ప్రశ్నించింది. మేనకాగాంధీ మాజీ మంత్రిగా ఉన్నప్పుడు వీధి కుక్కల సమన్యను నివారించేందుకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు జరిపారని జస్టిస్ మెహతా ప్రశ్నించారు. శు

## నైని బ్లాక్ వివాదంపై

సీబీఐతో దర్యాప్తు జరిపించాలి



నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు: మంత్రుల మధ్య తగాదాలు.. 'కాళేశ్వరం మొత్తం రూ .లక్ష 30 వేల కోట్లు ఖర్చు

2



మేడారం జాతరకు

## 4,000 ప్రత్యేక బస్సులు

మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణలోని మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 సెంటర్ల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. మేడారానికి వెళ్లే మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. మేడారం జాతరకు 4,000 ప్రత్యేక బస్సులు: మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్, జనవరి20: మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 సెంటర్ల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్?రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆరచవతీతీచంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.

# మేడారంలో ఏఐ అత్యాధునిక డ్రోన్ వ్యవస్థతో నిఘా




మేడారం మహాజాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ భద్రత కల్పిస్తున్నారు. ర్టిఫిషియల్? ఇంటలిజెన్స్? (ఏఐ) ఆధారిత డ్రోన్? వ్యవస్థ, జియో ట్యాగింగ్? ట్రాకింగ్? సిస్టంతో పాటు 13వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు.ములుగు: మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. దీంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీతో శాంతి భద్రతలను పరిరక్షిం చేందుకు సన్నద్ధమయ్యారు. ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహాజాతరకు లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. ఇందు కోసం ఆర్టిఫిషియల్? ఇంటలిజెన్స్? (ఏఐ) ఆధారిత డ్రోన్? వ్యవస్థ, జియో ట్యాగింగ్? ట్రాకింగ్? సిస్టంతో పాటు 13వేల మంది పోలీసు సిబ్బంది బందోబస్తు, 12క్రైం డిటెక్షన్? బృందాల సభ్యులు శాంతి భద్రతలను పర్యవేక్షించనున్నారు.మొదటిసారిగా 'టీజీ క్వెస్ట్?'టీజీ క్వెస్ట్? 'పేరుతో అభివృద్ధి చేసిన ఏఐ ఎనేబుల్డ్? డ్రోన్? పోలీసింగ్? సిస్టమ్?ను మేడారం మహాజాతరలో మొదటిసారి వినియోగించనున్నారు. ఈ డ్రోన్లు జన సమూహం, ట్రాఫిక్? నియంత్రణ, భద్రతా పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. 'మేడారం 2.0'గా పిలుచుకునే ఈ వ్యవస్థలో నెక్స్ట్? జనరేషన్? ఏఐ ఎనలిటిక్స్?, డ్రోన్? ఆధారిత సర్వేలైన్స్?లను ఇంటిగ్రేట్? చేశారు. ఇవి జన సమూహంలో ఆకస్మిక రద్దీ, స్టాంపెడ్? ప్రమాదాలను, ట్రాఫిక్? జామ్?లను, మిస్సింగ్? పర్సన్స్? వంటి సమస్యలను గుర్తించి అలర్ట్? చేస్తాయి.తప్పిపోయిన వారి జాడ కోసం..మహాజాతరలో మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తులు తప్పి పోతే వారి జాడను తెలుసుకునేందుకు వోడా ఫోన్?, ఐడియాతో కలిసి పోలీసులు జియో ట్యాగ్? ఆధారిత ట్రాకింగ్? సిస్టమ్?ను ప్రవేశ పెట్టారు. జాతరకు వచ్చే భక్తుల్లో పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులకు పస్రా, తాడ్వా యి మార్గాల్లో క్యూఆర్? కోడ్?తో కూడిన స్మార్ట్? రిస్ట్? బ్యాండ్లు ఇవ్వనున్నారు. తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీని ఇవి వెంటనే కనుగొంటాయి. ఈ విధానం శబరిమలో విజయవంతమైందని అధికారులు చెబుతున్నారు.13 వేల మందితో సాంకేతిక నిఘామహాజాతర కోసం పోలీసులు ఏర్పాటు చేస్తున్న టెక్నాలజీ సర్వైలెన్స్? లో సుమారు 13 వేల మంది విధులు నిర్వర్తించనున్నారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్? టిల్ట్? జూమ్? కెమెరాలు పరిశీలిస్తాయి. తొక్కిసలాడే ప్రాంతాలను ముందే పసిగట్టి పోలీసులను అప్రమత్తం చేస్తాయి.12 క్రైమ్? డిటెక్షన్? బృందాలుమేడారం మహాజాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 12 క్రైమ్? డిటెక్షన్? బృందాలను రంగంలోకి దింపనున్నారు. అలాగే పాత నేరస్థుల గుర్తింపునకు ఆస్పత్రి ప్రాంగణాలు, పార్కింగ్? స్థలాల వద్ద ఫేస్? రికగ్నైజేషన్? సాంకేతికతను వినియోగించనున్నారు.

# చలాన్లపై ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

గతేడాది సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్? పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి.ఇంటర్నెట్ డెస్క్: వాహన చలాన్లపై ట్రాఫిక్? పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్? చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్? చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది.కాగా.. గత సంవత్సరం సైబరాబాద్? పోలీస్? కమిషనరేట్? పరిధిలో ట్రాఫిక్? ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు




విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్? పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్?గూడలోని కోట్ల విజయభాస్కర్?రెడ్డి ఇండోర్? స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్?-అలైవ్? పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్? నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమేటిక్?గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

# నైని బ్లాక్ వివాదంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలి

కాంగ్రెస్, బీఆరచవతీతీచస్ పార్టీలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. సింగరేణి అవినీతిలో బీఆరచవతీతీచస్, కాంగ్రెస్?లది సమాన పాత్ర ఉందంటూ ఆయన విమర్శించారు.ఢిల్లీ, జనవరి 20: కాంగ్రెస్, బీఆరచవతీతీచస్ పార్టీలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. సింగరేణి అవినీతిలో బీఆరచవతీతీచస్, కాంగ్రెస్?లది సమాన పాత్ర ఉందంటూ ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలి. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలి' అని ఆయన అన్నారు.నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు:రామచంద్రరావు మాట్లాడుతూ.. 'నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆరచవతీతీచస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆరచవతీతీచస్?కి లేదు. బీఆరచవతీతీచస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్?లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారు' అని రామచంద్రరావు తెలిపారు.మంత్రుల మధ్య తగాదాలు..'కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆరచవతీతీచస్?లో ఆస్తుల పంచాయతీ నడుస్తోంది. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్టానికి మొదట బ్రష్టు పట్టించింది బీఆరచవతీతీచస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆరచవతీతీచస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్?లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆరచవతీతీచస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలి' అని ఆయన డిమాండ్ చేశారు.'కాళేశ్వరం మొత్తం రూ .లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేశారు . కాళేశ్వరం ాూవీ గా మారిందని మేము కూడా చెప్పాం. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మాత్రమే చేస్తున్నారు. హరీష్



రావును సిట్ ఎందుకు పిలవలేదు. వారి ప్రభుత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ చేశారు. సీబీఐని రాష్ట్రంలోకి రానివ్వమని బీఆరచవతీతీచస్ గతంలో జీవో తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ఆ జీవోను ఇంకా ఎత్తివేయలేదు. ఈడీకి ఎలాంటి అనుమతి అవసరం లేదు.. వాళ్ళు విచారణ చేయొచ్చు' అని రామచంద్రరావు పేర్కొన్నారు.

# విప్లవ రచయితల సంఘం 30వ మహాసభలను విజయవంతం చేయండి



**కరపత్రం ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు**

**తెలంగాణ జీవగడ్డ,పెద్దపల్లి ప్రతినిది,తేదీ.20 జనవరి, 2026.**

ఈనెల 24, 25 తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విప్లవ రచయితల సంఘం (విరసం) 30వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి కోరారు.జిల్లా కేంద్రం లోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విరసం, జూజ నేతలు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విప్లవోద్యమ దశలన్నింట్లో విరసం చురుగ్గా పని చేస్తోందన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం రైతాంగ పోరాటాలు వసంత మేఘగర్జన వెలుగులో పుట్టిన విరసం భావజాల సాంస్కృతిక రంగాల్లో వర్గ పోరాట రాజకీయాలను కొనసాగిస్తోందని అన్నారు. సమాజంలో నెలకొన్న  సామాజిక అసమానతలు, కులం, మత పీడనలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలు, కథలు,కవిత్వం, నవలలు, సాహిత్యం ద్వారా దీర్ఘకాల ప్రజాపంథా, వర్గ పోరాట ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తున్నదని అన్నారు.సాంస్కృతిక, భావజాల దాడులు  ప్రజలను మభ్యపెట్టడం కులం, మత ప్రతిపాధికనా విభజించడం.ఆర్థిక వ్యూహాలు ప్రజలకు డబ్బులిచ్చి ఉద్యమ నిర్మాణాలకు వ్యతిరేకంగా నిర్మాణాలను అభివృద్ధి చేయడం.రాజకీయ కుట్రలు దళారీ నాయకత్వాన్ని తీసుకురావడం. ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు మేధావులపై నిర్బంధం, నిరసనకారులపై దాడులు వంటి చర్యలతో ప్రభుత్వం ప్రజలపై యుద్ధం చేస్తున్నదని ఆరోపించారు.ఈ సందర్భంలో విరసం తన 30 వ మహాసభలను నిర్వహిస్తున్నదని ప్రముఖ తమిళ రచయిత్రి సుకీర్త రాణి, కేరళ మార్క్సిస్ట్ నాయకులు అజిత్, ప్రొఫెసర్ కాశీం (ాఖ) ప్రొఫెసర్ సరోజ్ గిరి (ఢిల్లీ యూనివర్సిటీ) నర్ల రవి, ప్రొఫెసర్ హరగోపాల్, కళ్యాణ్ రావు, సీమా ఆజాద్, పాణి  వక్తలుగా పాల్గొంటున్నా ఈ మహాసభలకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు,కవులు, కళాకారులు, మహిళా, విద్యార్థి, యువత అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో1) పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార్ స్వామి  2) విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య 3) దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్ 4) పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్ల కమిటీ సభ్యులు బండారి రాజలింగు, బండి శంకర్,శ్రీపతి రాజగోపాల్, నక్క సత్య నారాయణ  5) తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య  కార్యవర్గ సభ్యులు కే రాజు కే అంజన్న  6) రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్తురు సదానందం 7) ాూాఖ రాష్ట్ర నాయకులు ఐత  బాపు, ప్రజా సంఘాల నాయకులు మల్లేశం8)జిల్లా నాయకులు కోరేపు మల్లేశంతదితరులు పాల్గొన్నారు.



## డబ్ల్యూపీఎల్ 2026లో
# ముంబైకి బిగ్ షాక్




మహిళల ప్రీమియర్ లీగ్-2026లో ముంబై ఇండియన్స్?కు బిగ్ షాక్ తగిగింది. గాయం కారణంగా కీలక ప్లేయర్ జట్టుకు దూరమైంది. ఆ జట్టు వికెట్ కీపర్ జి.కమలినీ టోర్నీ నుంచి వైదొలిగింది. ఆమె స్థానంలో వైష్ణవి శర్మ టీమ్?లోకి రానుంది.

స్పోర్ట్స్ డెస్క్: మహిళల ప్రీమియర్ లీగ్-2026లో ముంబై ఇండియన్స్?కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు వికెట్ కీపర్ జి.కమలినీ డబ్ల్యూపీఎల్-2026 నుంచి వైదొలిగింది. గాయం కారణంగా ఆమె ఈ టోర్నమెంట్ తదుపరి మ్యాచులకు దూరం కానుంది. ఇప్పటివరకు డబ్ల్యూపీఎల్ 2026లో కమలినీ ఆడిన ఐదు మ్యాచ్?లలో 75 పరుగులు చేసి, ఏడు క్యాచ్?లు అందుకుంది. కమలినీ గాయానికి సంబంధించిన వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయితే.. ఆమె స్థానంలో ఎడమచేతి వాటమ్ స్పిన్నర్ వైష్ణవి శర్మను జట్టులోకి ముంబై ఇండియన్స్ తీసుకుంది. వైష్ణవిని ముంబై రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. 2025లో ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్?ను గెలిచిన భారత జట్టులో వైష్ణవి శర్మ(ఝఅంస్త్రఉఝజఉ ూష్ఘుతీఝ) సభ్యురాలిగా ఉంది. ఆమె టీమిండియా తరఫున 5 టీ20 మ్యాచ్?లు ఆడి.. ఐదు వికెట్లు పడగొట్టింది. గతేడాది డిసెంబర్?లో శ్రీలంకతో జరిగిన టీ20 అంతర్జాతీయ సిరీస్?లో పాల్గొన్న జట్టులో కమలినీ, వైష్ణవి ఉన్నారు. వచ్చే నెలలో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే జట్టుకు వీరిద్దరూ ఎంపికయ్యారు. భారత మహిళ జట్టు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 1 వరకు కొనసాగే ఈ పర్యటనలో మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది.ఇక.. డబ్ల్యూపీఎల్ 2026లో ముంబై(వీబఎఝఉ ×అఎఋఝఅం) విషయానికొస్తే.. ఐదు మ్యాచ్?లలో కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించింది. అయితే.. నెట్ రన్?రేట్ కారణంగా ఈ డిఫెండింగ్ ఛాంపియన్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ప్లేఆఫ్?లకు ముందు ముంబై జట్టుకు ఇంకా మూడు లీగ్ మ్యాచ్?లు మిగిలిఉన్నాయి. ఇవాళ(మంగళవారం) కోటంబిలోని బీసీఏ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్?తో ముంబై ఇండియన్స్ జట్టు తలపడనుంది.

# ‘సర్’ విచారణకు హాజరైన టీమిండియా క్రికెటర్ షమీ

టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి సర్ నుంచి నోటీసులు అందిన విషయం తెలిసిందే. దీంతో షమీ మంగళవారం కోల్?కతాలోని బిక్రంగఢ్ ప్రాంతంలోని ఓ పాఠశాలలో ఎన్నికల సంఘం అధికారుల ముందు ఆయన విచారణకు హాజరయ్యారు.

ఇంటర్నెట్ డెస్క్: పశ్చిమ బెంగాల్?లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పలువురు ప్రముఖులకు ఎన్నికల అధికారుల నుంచి నోటీసులు అందిన విషయం తెలిసిందే. అందులో భాగంగా టీమిండియా స్టార్ ప్లేయర్ మహ్మద్ షమీకి కూడా నోటీసులు ఇచ్చారు. దీంతో షమీ మంగళవారం కోల్?కతాలోని బిక్రంగఢ్ ప్రాంతంలోని ఓ పాఠశాలలో ఎన్నికల సంఘం అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. అధికారులకు సంబంధిత డాక్యుమెంట్లను అందజేశారు షమీ. దరఖాస్తులో మహ్మద్ షమీ పేర్కొన్న వివరాల్లో.. కొన్ని చోట్ల వ్యత్యాసాలు కనిపించాయని, అందుకే విచారణకు హాజరు కావాలని ఆయనకు నోటీసులిచ్చినట్లు ఈసీ సీనియర్ అధికారులు పేర్కొన్నారు. ఇదివరకే ఓసారి నోటీసులు ఇచ్చినప్పటికీ.. క్రికెట్ మ్యాచ్ కారణంగా మరోసారి అవకాశం ఇచ్చామని చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్?కు చెందిన షమీ.. క్రికెట్ కోసం కోల్?కతాకు షిఫ్ట్ అయ్యారు. ఈ క్రమంలో నగరంలోని 93వ వార్డులో ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ వార్డు రాస్?బిహారీ అసెంబ్లీ స్థానం పరిధిలోకి వస్తుంది.




# కరేబియన్ జట్టుకు షాకిచ్చిన అఫ్గానిస్తాన్

దుబాయ్? వేదికగా జరుగుతున్న మూడు మ్యాచ్?ల సిరీస్?లోని తొలి మ్యాచ్?లో వెస్టిండీస్?కు 38 పరుగుల తేడాతో అఫ్గానిస్థాన్ జట్టు ఘన విజయం సాధించింది..

స్పోర్ట్స్ డెస్క్: ఇటీవల కాలంలో అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు వెస్టిండీస్?కు వరుసగా షాకులిస్తోంది. తాజాగా మరోసారి ఊహించని షాకిచ్చింది. దుబాయ్? వేదికగా జరుగుతున్న మూడు మ్యాచ్?ల సిరీస్?లోని తొలి మ్యాచ్?లో విండీస్ జట్టును అఫ్గాన్ ఓడించింది. 38 పరుగుల తేడాతో అఫ్గాన్ ఘన విజయం సాధించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..దుబాయ్ వేదికగా అఫ్గానిస్తాన్, వెండీస్ మధ్య తొలి టీ20 మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన అఫ్గాన్.. తొలుత బ్యాటింగ్??కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లు మూడు వికెట్లు కోల్పోయి.. 181 పరుగులు చేసింది. ప్రారంభంలో 19 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన అఫ్గాన్ జట్టు.. ఆ తర్వాత అనూహ్యంగా పుంజుకుంది. ఇబ్రహీం జద్రాన్? (56 బంతుల్లో 87 నాటౌట్?), దర్విష్? రసూలీ(ఋతీషఅంస్త్ర ఞంశీశ్రీఉ)(59 బంతుల్లో 84) విండీస్ బౌలర్లపై చెలరేగి ఆడటంతో ఆ జట్టు భారీ స్కోర్? చేసింది. అఫ్గాన్ ఇన్నింగ్స్?లో రహ్మానుల్లా గుర్బాజ్? డకౌట్? కాగా.. సెదిఖుల్లా అటల్? 2 పరుగులు మాత్రమే చేశాడు.



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక


# రాజు ఎక్కడున్నా రాజేరా

## మరోసారి ఫస్ట్ ప్లేస్‌లో ప్రభాస్



ప్రతి యేటా చివరలో ఆ యేడాది టాప్ స్టార్స్ ఎవరు అంటూ కొన్ని సర్వేలు సాగుతూ ఉంటాయి... 2025 డిసెంబర్ లో ఆర్మాక్స్ సంస్థ నివేదికలో పది మంది టాప్ హీరోస్, ఓ పది మంది టాప్ హీరోయిన్స్ తేలారు.2025: ప్రతి యేటా చివరలో ఆ యేడాది టాప్ స్టార్స్ ఎవరు అంటూ కొన్ని సర్వేలు సాగుతూ ఉంటాయి... 2025 డిసెంబర్ లో ఆర్మాక్స్ సంస్థ నివేదికలో పది మంది టాప్ హీరోస్, ఓ పది మంది టాప్ హీరోయిన్స్ తేలారు. స్టార్ హీరోస్ పదిమందిలో ఐదుగురు తెలుగువారే కావడం విశేషం. ఆ మధ్య ప్రభాస్ (గ్రాత్ఝఎష్ట్రఝం) 'స్పిరిట్' టీజర్ రిలీజ్ చేస్తూ అందులో 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' ప్రభాస్ అని పేర్కొన్నారు. దానిని చూసి ఉత్తరాదిన కొందరు స్టార్ హీరోస్ ఫ్యాన్స్ ఉడికి పోయారు. ముఖ్యంగా షారుఖ్ ఖాన్ అభిమానులు అసలైన 'సూపర్ స్టార్' షారుఖ్ ఒక్కడే అంటూ హడావుడి చేశారు.

మీడియా కన్సల్టింగ్ సంస్థ 'ఆర్మాక్స్' 2025 డిసెంబర్ లో టాప్ స్టార్స్ ఎవరూ అంటూ సర్వే నిర్వహించింది. ఆ సంస్థకు అందిన సమాచారం ప్రకారం ఇండియాలోనే ప్రభాస్ నంబర్ వన్ గా నిలిచారు... పోనీ తరువాతి స్థానంలో షారుఖ్ ఉన్నాడా అంటే ఆయన మూడో ప్లేస్ లో ఉన్నారు... రెండో స్థానంలో తమిళ స్టార్ హీరో విజయ్ వెలిగారు... 4,5 స్థానాల్లో వరుసగా అల్లు అర్జున్, మహేశ్ బాబు నిలవగా, ఆరో ప్లేస్ లో తమిళ స్టార్ అజిత్ ఉన్నారు... 7,8 స్థానాలను రామ్ చరణ్, జూనియర్ యన్టీఆర్ కైవసం చేసుకున్నారు... తొమ్మిదిలో సల్మాన్, పదో స్థానంలో అక్షయ్ కుమార్ ఉన్నారు. అలా ఆర్మాక్స్ టాప్ స్టార్స్ జాబితాలో ఐదుగురు తెలుగు స్టార్స్ చోటు దక్కించుకోవడం విశేషంగా మారింది.

ఆర్మాక్స్ సంస్థ టాప్ హీరోయిన్స్ ఆఫ్ 2026 జాబితాలో సమంత ప్రథమ స్థానం ఆక్రమించడం విశేషం. సమంతకు ఈ మధ్య అదిరిపోయే హిట్స్ ఏమీ లేకపోయినా, సోషల్ మీడియాలో ఆమె చేసినంత హల్ చల్ మరో నాయిక చేయలేదనే చెప్పాలి. సమంత - రాజ్ నిడిమోరు పెళ్ళిని జనం ఓ పెద్ద విశేషంగా భావించారు. అలా ఆమెకు అగ్రస్థానం లభించింది. అలియా భట్, రశ్మిక, దీపికా పదుకోణె, నయనతార - వరుసగా తరువాతి స్థానాల్లో నిలిచారు. కాజల్ అగర్వాల్ ఆరో స్థానం దక్కించుకోగా, 7.8 స్థానాల్లో త్రిష, సాయిపల్లవి ఉన్నారు. అనుష్క 9వ స్థానంతో సరిపుచ్చుకోగా, శ్రీలీల పదో స్థానంలో నిలచింది.కాజల్, అలియా భట్ మినహా టాప్ హీరోయిన్స్ జాబితాలోని అందరూ దక్షిణాది భామలు కావడం విశేషం.



ఆర్మాక్స్ సంస్థ విడుదల చేసిన జాబితాలోని టాప్ స్టార్స్ మాత్రమే గొప్ప - ఇతరులు కాదు అనుకొంటే పొరబాటు. ఆ సంస్థ సేకరించిన ఆధారాల ప్రకారం టాప్ హీరోస్, టాప్ హీరోయిన్స్ అంటూ పదేసి మంది తేలారు... అందుకోసం సంస్థ పాటించిన నియమనిబంధనలు కూడా పరిగణించాల్సి ఉంటుంది. నిజానికి 2025లో 'కన్నప్ప' చిత్రంలో రుద్ర పాత్రలో కాసేపు కనిపించారు ప్రభాస్. అయితే ఆయన 'బాహుబలి' సిరీస్ 'బాహుబలి- ది ఎపిక్'గా గత యేడాది జనం ముందు నిలచింది. దాంతో మళ్ళీ జనం మదిలో ప్రభాస్ కే అగ్రపీఠం దక్కిందని పరిశీలకులు అంటున్నారు.తన పెళ్ళికారణంగా సమంత నాయికల్లో నంబర్ వన్ గా నిలిచారు. ఇలా 2025లో సినిమాల్లో నటించక పోయినా సోషల్ మీడియాలో హల్ చల్ చేసిన వారినే 'ఆర్మాక్స్' తన టాప్ టెన్ లో నిలిపినట్టుగా భావించవచ్చు. మరి ఈ 2026లో 'ఆర్మాక్స్' ఎవరిని టాప్ టెన్ స్టార్స్ గా పేర్కొంటుందో చూడాలి.




# వెకేషన్‌లో ముగ్గురు హీరోయిన్లు



నయనతార, త్రిష సౌత్? సినిమాలో అడుగుపెట్టి 20 వసంతాలు దాటుతున్నా.. ఇప్పటికీ అదే గ్లామర్?.. అదే వేగంతో సినిమాలు చేస్తున్నారు.నయనతార, త్రిష సౌత్? సినిమాలో అడుగుపెట్టి 20 వసంతాలు దాటుతున్నా.. ఇప్పటికీ అదే గ్లామర్?.. అదే వేగంతో సినిమాలు చేస్తున్నారు. అయితే వీరిద్దరి మధ్య కొన్నాళ్ల క్రితం ఓ సినిమా విషయంలో చిన్న వార్? జరిగిందంటూ ప్రచారం జరిగింది. ఇద్దరికీ మాటలు లేవని వార్తలొచ్చాయి. తాజాగా నయన్?, త్రిష పెట్టిన పోస్ట్? ఆ రూమర్స్?కు చెక్? పెట్టినట్లయింది. వీరిద్దరూ కలిసి టూర్?కి వెళ్లిన ఫొటోలు సోషల్? మీడియాలో షేర్? చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్? కావడంతో అభిమానులు సర్?ప్రైజ్? అవుతున్నారు. కొంతకాలంగా మాట్లాడుకోని ఇద్దరూ వెకేషన్?కి ఎలా వెళ్లారని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.అయితే నయన్?, త్రిష తాజాగా దుబాయ్? టూర్?కి వెళ్లారు. అక్కడ సముద్రంలో యాచ్?పై సేదతీరుతున్న ఫొటోలను ఇన్?స్టాగ్రామ్?లో పోస్ట్? చేశారు. ఈ ఫొటోలను షేర్? చేసిన నయనతార 'ముస్తఫా ముస్తఫా డోన్ట్? వర్రీ ముస్తాఫా అంటూ.. తమ స్నేహ బంధానికి ఎండింగ్? లేదని రాసుకొచ్చారు. వీరితోపాటు మరో హీరోయిన అసీన్? కూడా ఈ ట్రిప్?లో ఉన్నారు. ప్రస్తుతం ఈ ముగ్గురికి సంబంధించిన ఫొటోలు వైరల్? అవుతున్నాయి